


రంగస్థలం తరవాత అంతటి సినిమా


RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...








హైదరాబాద్, సంపుటి :1 సంచిక : 271 బుధవారం 23-10-2024 పేజీలు : 4 వెల : 3-00

Published From Wargangal : Cerculated in Hyderbad, Rangareddy,Nalgonda,Khammam,Wangal,MahaboobNagar,Medak and All District




## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

● నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత

● ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ జర్నలిస్ట్ వార్త

ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి

- మిగతా 2లో పేజిలో

## రైతులకు రైతుభరోసా ఇయ్యలే

# రుణమాఫీ చెయ్యలే

● అన్నదాతలకు సర్కారు ధోకా

● అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది..

● బోనస్ బోగస్.. ధాన్యం కొనుగోళ్లు చెయ్యకపాయె

● పత్తి పంట కొనకపాయె, మక్క కేంద్రాలు లేకపాయె

● మాజీ మంత్రి హరీశ్ ఆగ్రహం




కేసీఆర్ పాలనలో దుకి దున్నినప్పటి నుంచి పంట కొనుగోళ్ల దాకా రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటే, రాజకీయ విషక్రీడలో, తిట్ల పురాణాల్లో మునిగి తేలుతున్న కాంగ్రెస్ పాలనలో రైతులు దికులేని పక్షులై దీనంగా చూస్తున్నరు. ఇకనైనా హైడ్రాలు, మూసీలు, ఫోర్త్ సిటీ డంభాచారాలను కొంచెం పకనపెట్టి పంట కొనుగోళ్ల మీద, మద్దతు ధర మీద, ఇస్తామన్న బోనస్ మీద దృష్టి పెట్టండి.

## సియోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన



హైదరాబాద్,జర్నలిస్ట్ వార్త

:సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.

## సీఎం సహాయనిధికి రూ.18.69 కోట్లు

డిప్యూటీ సీఎం భట్టికి చెక్కును అందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



హైదరాబాద్, జర్నలిస్ట్ వార్త

: వరద బాధితుల సహాయార్థం రూ.18.69 కోట్ల సహాయాన్ని విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వానికి అందించారు.సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం కలిసి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు విద్యుత్ సంస్థల్లో ఉన్న 70 వేలమంది ఉద్యోగులకు చెందిన ఒక రోజు మూలవేతనం రూ.18.69 కోట్లను చెక్కు రూపంలో అందించారు.

ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి, ట్రాన్స్‌కో/జెన్‌కో సీఎండీ సందీపకుమార్ సుల్తానియా, దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, ట్రాన్స్‌కో జేఎండీ చెరుకూరి శ్రీనివాసరావు, విద్యుత్ సంఘాల ప్రతినిధులు సాయిబాబు, శ్రీధర్, శివాజీ, రత్నాకర్‌రావు, సచ్చిదానందం తదితరులు ఉన్నారు.

నేడు వయనాడ్‌లో

# ప్రియాంక నామినేషన్

హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే

నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక

తిరువనంతపురం జర్నలిస్ట్ వార్త

కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు




- మిగతా 2లో పేజిలో



## 16 కుటుంబాలకు రూ.96 లక్షలు

### విడుదల చేసిన ప్రభుత్వం

● పిడుగుపాటు బాధిత కుటుంబాలకు పరిహారం

● విడుదల చేసిన విపత్తుల నిర్వహణ శాఖ

● 2022 నుంచి 16 మంది ఎక్స్‌గ్రేషియా పెండింగ్

● ఒక్కొక్కరికి 6 లక్షల చొప్పున మంజూరు

హైదరాబాద్, జర్నలిస్ట్ వార్త రాష్ట్రంలో గత రెండేళ్లలో పిడుగుపాటుకు గురై దుర్మరణం చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా విడుదల చేసింది. 2022 నుంచి పిడుగుపాటుకు గురై మృతి చెందిన 16 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.6 లక్షల చొప్పున రూ.96 లక్షలను మంజూరు చేసింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. పిడుగుపాటు మృతుల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి ఐదుగురు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందినవారు ముగ్గురు, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున, భద్రాది కొత్తగూడెం, కామారెడ్డి, మెదక్, నల్లగొండ జిల్లాలకు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీరి కుటుంబాలకు రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి పరిహారం అందడం లేదు.

- మిగతా 2లో పేజిలో

# రంగస్థలం తరవాత అంతటి సినిమా



రంగస్థలం చిత్రం తరవాత అంత మంచి కథతో వస్తున్న చిత్రం పొట్టేల్ అని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా అన్నారు. యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో సాహిత్ మోత్కూరి రూపొందించిన సినిమా 'పొట్టేల్' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం నిర్వహించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న కథను తెరకెక్కిస్తున్నానంటూ సాహిత్ ఓ రోజు నాకు చెప్పాడు. అది వినగానే 'ఇది చిన్న కథ కాదు పెద్దది' అని అనిపించింది. సినిమా చూశా. నాకు నచ్చింది. ఇలా ఉంటుందని నేను ఊహించలేదు. అందరూ చక్కగా నటించారు. మీకూ నచ్చుతుందని భావిస్తున్నా. ఇటీవల యంగ్ డైరెక్టర్లు ఎవరూ ఇలా పూర్తిస్థాయి గ్రామీణ నేపథ్యంతో సినిమా చేయలేదనుకుంటున్నా. ఆ బ్యాక్‌డ్రాప్‌లో 'రంగస్థలం' తర్వాత నేను చూసిన సినిమా ఇదే. చిన్న సినిమాని ప్రోత్సహించండి అని సందీప్ రెడ్డి ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.ఇందులో నటించిన వారంతా గర్వపడే చిత్రమిది. మేమంతా కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చాం. గొప్ప సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించినందుకు నాకంటే ఎక్కువగా మా అమ్మ గర్వంగా ఫీలవుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండి అని నటి అనన్య నాగళ్ల పేర్కొన్నారు. తన కుమార్తెను చదివించాలనుకునే ఒక గొర్రెల కాపరి కథ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు.



# భారీ బడ్జెట్ అయినా. అలాంటి సినిమాల్లో నటించను : నిత్యా మీనన్

పాత్ర నచ్చితే చాలు చిన్న పెద్ద సినిమా అనే తేడా చూపకుండా నటిస్తూ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది నిత్యా మీనన్. హీరో ఎవరైనా సరే నిత్యా మీనన్ పాత్ర మాత్రం చాలా ఆ సినిమాలో కీలకంగా ఉంటుంది.భారీ సినిమా, పారితోషికం ఎక్కువ అని సినిమాలు ఒప్పుకొదు. తన పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే సినిమాలో నటిస్తుంది. ఈ విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెబుతూ..తన సినిమాల ఎంపిక గురించి ఆసక్తిక వ్యాఖ్యలు చేసింది.

అభిమానులకు విజయ్ పిలుపు.. మొదటి సభకు ఏర్పాట్లు)

'70వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ నటిగా ఎంపిక అవుతానని ఊహించలేదు. అవార్డులు, రివార్డుల కోసం సినిమాల్లో నటించను. నేను పోషించిన పాత్ర నాకు సంతోషాన్నిస్తే చాలనుకున్నా. దాన్ని దృష్టిలో పెట్టుకొనే పాత్రలను ఎంపిక చేసుకుంటా. . భారీ బడ్జెట్‌తో తీసే మసాలా సినిమాల్లో అవకాశం వచ్చినా నటించను. అలాంటి పాత్రలంటే నాకు ఆసక్తి ఉండదు. మంచి పాత్ర అయితే చిన్న సినిమా అయినా అంగీకరిస్తా' అని నిత్యా మీనన్ అన్నారు.

తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన యూట్యూబర్ హర్ష సాయి)

కాగా, 'తిరు' సినిమాకుగాను నిత్యామీనన్‌కు జాతీయ అవార్డు లభించింది. ఈ చిత్రంలో ధనుష్ హీరోగా నటించగా, రాశీ ఖన్నా హీరోయిన్‌గా నటించింది. మిత్రన్ జవహర్ దర్శకత్వం వహించారు. ఇందులో హీరో స్నేహితురాలిగా నిత్యమీనన్ తనదైన నటనతో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె పాండిరాజ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతితో కలిసి ఓ సినిమా చేస్తున్నారు. అలాగే 'గోల్డెన్ వీసా', ఇడ్లికడై అనే సినిమాల్లోనూ నటిస్తున్నారు.



# అల్లు అర్జున్ పుష్ప-2..

ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం పుష్ప 2: ది రూల్. సుకుమార్-బన్నీ కాంబోలో వస్తోన్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

పుష్ప పార్ట్-1కు సీక్వెల్‌గా ఈ మూవీని తెరకెక్కించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ ఏడాది డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కానుంది. పుష్ప-2 విడుదలకు ఇంకా 40 రోజులకు పైగా సమయం ఉంది. అప్పుడే ఈ మూవీ వెయ్యి కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ప్రీ రిలీజ్ బిజినెస్ ద్వారా దాదాపు రూ.1085 కోట్ల వరకు జరిగినట్లు సమాచారం. వీటిలో థియేట్రికల్‌తో పాటు డిజిటల్ రైట్స్ హక్కులు కూడా భారీ ధరకు అమ్ముడయ్యాయి. దీంతో రిలీజ్‌కు ముందే ప్రీ బిజినెస్ ద్వారా వెయ్యి కోట్లకు పైగా రాబట్టింది.

పుష్ప-2 థియేట్రికల్ రైట్స్ దాదాపు రూ.660 కోట్లకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలు గరిష్టంగా రూ. 220 కోట్లు కాగా.. ఈ సినిమా నార్త్ ఇండియా రైట్స్ రూ.200 కోట్లు, తమిళం రూ.50 కోట్లు, కర్ణాటకలో రూ.30 కోట్లు, కేరళలో రూ.20 కోట్లు

(ఇది : పుష్ప-2లో ఐటమ్ సాంగ్.. యానిమల్ బ్యూటీ కాదు.. ఆ హీరోయిన్ కోసం ప్రయత్నాలు! )

ఇక డిజిటల్, శాటిలైట్ హక్కులతో సహా నాన్-థియేట్రికల్ రైట్స్ అమ్ముడయ్యాయి. ఈ సినిమా ఓవర్సీస్ మార్కెట్ హక్కులను దాదాపు 140 కోట్ల రూపాయలకు విక్రయించారు.



## త్రిషకు ఇష్టమైన హీరోయిన్ ఎవరో తెలుసా..?

12వెండితెర వెలుగులైన సినీ తారలకు దేవుళ్లు అభిమానులే. వారి అభిమానం పొందకపోతే ఎవరూ స్టార్ కాలేరు అన్నది వాస్తవం. అలా అసంఖ్యాక అభిమానులు కలిగిన నటీమణుల్లో త్రిష ఒకరు. గత రెండు దశాబ్దాలుగా తన అందం, అభినయాలతో అభిమానులను ఆరిస్తున్న అగ్ర కథానాయికగా రాణిస్తున్న నటి ఈ చైన్నె చిన్నది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం భాషల్లో ప్రముఖ కథానాయకులు అందరితోనూ జతకట్టిన క్రెడిట్ ఈమెది. ఖట్టా మిఠా అనే హిందీ చిత్రంలో నటించి బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైయ్యారు. అలా పాన్ ఇండియా హీరోయిన్‌గా ముద్ర



వేసుకున్నారు.ఇప్పటికీ టాప్‌స్టార్స్‌తో జతకడుతున్న త్రిష చేతినిండా చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈమె అజిత్ సరసన విడాముయర్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రాల్లో నటిస్తున్నారు. ఇలా ఒకేసారి ఒకే హీరోతో రెండు చిత్రాల్లో నటించడం అన్నది అరుదైన విషయమే. అదేవిధంగా మణిరత్నం దర్శకత్వంలో కమలహాసన్ కథానాయకుడిగా నటిస్తున్న థగ్ లైఫ్ చిత్రంలోనూ త్రిష నటిస్తున్నారు. ఇకపోతే తెలుగులో చిరంజీవికి జతగా విశ్వంభర చిత్రంలో నటిస్తున్న ఈమె మలయాళంలో రామ్, ఐడెంటిటీ చిత్రాల్లో లభిస్తున్నారు.